సంపుటి: 1 | సంచిక: 263 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శనివారం, 22 ఏప్రిల్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag


రంజాన్ నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ కాంతుల్లో చార్మినార్ పరిసర ప్రాంతాలు..



వైఎస్ వివేకా హత్య కేసు..

## మా ఆదేశాలకు విరుద్ధంగా

# హైకోర్టు ఉత్తర్వులు

**తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై సుప్రీం కోర్టు స్టే**

**సీబీఐని స్వేచ్ఛగా దర్యాప్తు చేయనివ్వాలి: సుప్రీం**

**హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంలో సవాల్ చేసిన వివేకా కూతురు**



న్యూఢిల్లీ ఏప్రిల్ 21(యదార్థవాది) వైఎస్ వివేకా హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డికి మందస్తు బెయిల్ ఇస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు అదేశాలపై స్టే ఇస్తే అవినాష్‌ను సీబీఐ అరెస్ట్ చేస్తుందని ఆయన తరుపు లాయర్లు వాదించారు. దీంతో అవినాష్ రెడ్డిని ఏప్రిల్ 24 సోమవారం వరకు అరెస్ట్ చేయవద్దన్న సుప్రీంకోర్టు ఆ రోజున అన్ని విషయాలు పరిశీలిస్తామని విచారణను వాయిదా వేసింది. ఈ నెల 25 వరకూ అవినాష్‌ను అరెస్ట్ చేయొద్దంటూ తెలంగాణ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను వివేకా కుమార్తె డాక్టర్ సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చింది. వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐపై ఎటువంటి ఆంక్షలూ లేకుండా స్వేచ్ఛగా దర్యాప్తు చేయనివ్వాలంటూ ఆయన కుమార్తె సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని ఈ నెల 25 వరకు అరెస్ట్ చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్ట్ స్టే విధించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే శుక్రవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సోమవారం అన్ని విషయాలు పరిశీలిస్తామని కోర్ట్ వెల్లడిరచింది. దర్యాప్తు పూర్తయిన మిగతా 2లో..

## లక్ష మందితో చేవెళ్లలో రేపు బీజేపీ సభ

**హాజరు కానున్న అమిత్ షా**



హైదరాబాద్,ఏప్రిల్21(యదార్థవాది):కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా ఏప్రిల్ 23వ తేదీన చేవెళ్లకు రానున్నారు. ఈనెల 23న లక్ష మందితో చేవెళ్లలో బీజేపీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. చేవెళ్ల బహిరంగ సభకు 'విజయ సంకల్ప సభ'గా నామకరణం చేశారు. చేవెళ్ల సభను విజయవంతం చేసి తీరుతామని మిగతా 2లో..

## నేడు నింగిలోకి పీఎస్ఎల్వీ సీ55 రాకెట్



సూళ్లూరు పేట,ఏప్రిల్ 21(యదార్థ వాది) : ఏడాదికి 12 రాకెట్ ప్రయోగాలు చేపట్టాలని ఇస్రో లక్ష్యం పెట్టుకొంటుందని ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. పీఎస్ఎల్వీ సీ 55 రాకెట్ విజయం కోసం సూళ్లూరు పేటలోని చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారికి శుక్రవారం పూజలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రయోగాలకు తగినటుగా అధునాతన వసతులను కూడా సమకూర్చుకొన్నట్లు తెలిపారు. ఈ ఏడాది పీఎస్ఎల్వీ ప్రయోగాల్లో ఇది తొలి ప్రయోగం కాగా పీఎస్ఎల్వీ సిరీస్‌లో 57వ ప్రయోగమన్నారు. వాణిజ్య రంగ ప్రయోగాల్లో ఇది ఐదో ప్రయోగమని చెప్పారు. ఈ ప్రయోగానంతరం జీఎస్ఎల్వీ రాకెట్ ద్వారా నావిక ఉపగ్రహ ప్రయోగం ఉంటుందని, ఆ తర్వాత మిగతా 2లో..



2లో..

వివేకాను హత్య చేసినోళ్ళు...

## ప్రతి ఒక్కరికి తెలుసు

- గంజాయి సరఫరాకు కేంద్రాలుగా అదానీ పోర్టులు
- వైసిపి, బిజెపి ప్రభుత్వాలను సాగనంపే వరకు పోరాటం
- సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె నారాయణ

## హైదరాబాద్‌లో నరబలి కలకలం!

**నరబలి కాదు..హత్య అని తేల్చిన పోలీసులు**

**హత్యచేసిన హిజ్రా ఇంటిని ధ్వంసం చేసిన బంధువులు**



హైదరాబాద్,ఏప్రిల్ 21(యదార్థ వాది) హైదరాబాద్‌లో అబ్దుల్ వాహీద్ అనే బాలుడి నరబలి అంటూ వచ్చిన వార్తలు సరికాదని, అది ఓ మర్డర్ అని డీసీపీ శ్రీనివాస రావు వివరించారు. బాలుడు మిస్ అవగానే సీసీటీవీ ఫుటేజ్ ద్వారా గాలింపు మొదలు పెట్టామని, బాలుడిని చంపేసినట్లు గుర్తించామని వెల్లడిరచారు. ఇమ్రాన్ అనే ట్రాన్స్ జెండర్ మిగతా 2లో..

## రైతుల మెడకు జగన్ ఉచ్చు

**రాజధానికి కులం, మతం, ప్రాంతం రంగుపూశారు: చంద్రబాబు**



- వ్యవసాయ మోటర్లతో ఉచ్చు బిగించారు
- రైతుల సూచనలను మేనిఫెస్టోలో పెడతాము
- ప్రకాశం పర్యటనలో మండిపడ్డ చంద్రబాబు
- యర్రగొండపాలెం రోడ్ షోలో ఉద్రిక్తత
- దళితులను అవమానించిన బాబు కొడుకు
- చొక్కా విప్పి నిరసన తెలిపిన మంత్రి ఆదిమూలం

ఒంగోలు ఏప్రిల్ వి21(యదార్థవాది) వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకి సీఎం జగన్ ఉచ్చు బిగించారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు విమర్శించారు. అమరావతికి రైతులు 33 వేల ఎకరాల భూములు ఇచ్చారన్నారు. జగన్ రాజధానికి కులం, మతం, ప్రాంతం రంగుపూసి నాశనం మిగతా 2లో..

మునుగోడు ఎన్నికల్లో...కాంగ్రెస్ కు

## బిఆర్ఎస్ ముడుపులు

- 25 కోట్లు ముట్టాయన్న బిజెపి ఎమ్మెల్యే ఈటెల
- మండిపడ్డ రేవంత్.. ప్రమాణం చేసి చెప్పాలని సవాల్

హైదరాబాద్,ఏప్రిల్21(యదార్థవాది):మునుగోడు ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ నుంచి తాను డబ్బులు తీసుకున్నట్లు బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంపీ రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈటెల రాజేందర్ రాజకీయంగా దిగజారి మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. మునుగోడు ఎన్నికల్లో రూ.25 కోట్లు మిగతా 2లో..







హిందూ మతంలోనూ...

## దొంగలు పడ్డారు

- దేశ సంపదను ద్రోహులకు దోచి పెడుతున్నారు
- కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం లేదు
- మతోన్మాద శక్తులతో దేశానికి ప్రమాదం
- ప్రజాపోరు ముగింపు సభలో కూనంనేని, తమ్మినేని

ఖమ్మం,ఏప్రిల్ 21(యదార్థవాది):కమ్యూనిజానికి ప్రత్యామ్నాయ శక్తి ఇంత వరకు లేదని ఇక రాబోదని సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం తెలిపారు. విచ్చిన్నకర శక్తులను, మతోన్మాద శక్తులను అడ్డుకుంటామని బిజెపి వ్యతిరేక పోరాటంలో కలిసి వచ్చే ప్రగతిశీల లౌకిక మిగతా 2లో..



## ఏపీలో ఈ-స్టాంపింగ్ సేవలు

**నేరుగా ప్రజలే స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించే విధానం ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్**

అమరావతి ఏప్రిల్ 21 (యదార్థవాది) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ సేవలు ఇక సులభతరమయ్యాయి. రిజిస్ట్రేషన్ శాఖలో ఇ-స్టాంపింగ్ సేవలను సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ప్రజలే నేరుగా స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించే ఇ-స్టాంపింగ్ విధానం అందుబాటులోకి వచ్చింది. ప్రజలే స్వయంగా దస్తావేజులు తయారు చేసుకుని సులభతరంగా రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం ఆవిష్కరించారు.

**ఇ-స్టాంపింగ్ ప్రయోజనాలు...**

ఈ విధానం సురక్షితమైనది, భద్రతగలది ఎలాంటి సాంకేతిక సమస్యలు లేనిది(www.shcilestamp.com వెబ్‌సైట్‌లో, ఇ-స్టాంపింగ్ మొబైల్ యాప్ ద్వారా ఇ-స్టాంపులు ఆన్‌లైన్‌లో దృవీకరించుకోవచ్చు. నగదు,చెక్కు,ఆన్‌లైన్ (నెఫ్ట్, ఆర్టీజీఎస్, పీఓఎస్,యూపీఐ) మిగతా 2లో..

మార్పు కోసమే

## కేసీఆర్ ఢిల్లీ బాట

**గజ్వేల్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్ రావు**



సిద్దిపేట ఏప్రిల్21(యదార్థవాది) గతుకుల గజ్వేల్‌ను బతుకుల నిలయంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. గజ్వేల్ అభివృద్ధి చెందిందో, లేదో గుండె మీద చేయి వేసుకొని చెప్పాలన్నారు. ఎవరైనా గజ్వేల్‌కు ఏం చేశారని అడిగితే సీఎం కేసీఆర్ అన్ని చేశారని చెప్పాలన్నారు. 60 సంవత్సరాలలో జరగని మిగతా 2లో..

పట్టణంలోని హమాలీ వాడలో పర్యటించారు. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం చేయడంపై బీజేపీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచిర్యాల అసెంబ్లీ శక్తి కేంద్ర ఇన్ ఛార్జీల సమావేశంలోనూ పురుషోత్తం రూపాల పాల్గొన్నారు.

## లక్ష మందితో చేవెళ్లలో రేపు బీజేపీ సభ

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఏప్రిల్ 23 ఆదివారం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. సాయంత్రం 4 నుంచి 4 గంటల 30 నిమిషాల వరకు ఆస్కార్ అవార్డు విన్నర్స్ ఆర్ఆర్ఆర్ మూవీ టీం సభ్యులతో సమావేశం కానున్నారు. సాయంత్రం 4 గంటల 30 నిమిషాల నుంచి 5 గంటల 10 నిమిషాల వరకు బీజేపీ ముఖ్య నేతలతో సమావేశం కానున్నారు. సాయంత్రం 6 గంటలకు చేవెళ్ల సభకు అమిత్ షా హాజరు కానున్నారు. రాత్రి 7 గంటల వరకు అంటే గంట పాటు సభలో ఉండనున్నారు. రాత్రి 7 గంటల 45 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాత్రి 7 గంటల 50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో ఢల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు.

## నేడు నిగిలోకి పీఎస్ఎల్వీ సీ55 రాకెట్

మొదటిపేజీ తరువాయి..

కీలకమైన చంద్రయాన్`3, ఆదిత్య`ఎల్ 1 ప్రయోగాలు ఉంటాయని వెల్లడించారు. ఇకపై ప్రతి నెలా ప్రయోగం ఉంటుందని సోమనాథ్ ప్రకటించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో వాణిజ్య రంగ ప్రయోగానికి సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోట నుంచి శనివారం మధ్యాహ్నం 2:20 గంటలకు పీఎస్ఎల్వీ`సీ 55 రాకెట్ ప్రయోగం జరగనుంది. ఈ రాకెట్ ద్వారా సింగపూర్ దేశానికి చెందిన 741 కిలోల బరువు గల టెలియోస్`2 ఉగ్రహం, 16 కిలోల బరువు గల లూమ్‌లైట్`4 ఉపగ్రహం రోదసీలోకి పంపనున్నారు. శుక్రవారం 12:50 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ 25.30 గంటల పాటు కొనసాగుతుంది. రాకెట్‌లోని 2, 4 దశల్లో ద్రవ ఇంధనాన్ని నింపే పక్రియ పూర్తయింది. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ`సీ 55 రాకెట్ నింగిలోకి ఎగరనుంది.

## ఏపీలో ఇ –స్టాంపింగ్ సేవలు

మొదటిపేజీ తరువాయి..

ద్వారా సులభంగా చెల్లింపులు చేయవచ్చు ఎస్‌బీఐ,ఆప్కాబ్, యూనియన్ బ్యాంకులకు చెందిన ఎంపిక చేసిన బ్రాంచ్‌లు, సీఎస్‌సీ కేంద్రాలు, స్టాంప్ అమ్మకం దార్లు, స్టాకహోల్డింగ్ బ్రాంచ్‌లు కలిపి మొత్తం 1400 కు పైగా కేంద్రాల వద్ద ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది మరొక 1000కి పైగా కేంద్రాల వద్ద త్వరలో ఈసేవలు అందుబాటులోకి రానున్నాయిఇప్పుడు ఏపీలో క్రయవిక్రయాలు నిర్వహించే పౌరులందరూ 1400 కు పైగా ఎంపిక చేసిన కేంద్రాల వద్ద ఇ–స్టాంపింగ్ ద్వారా స్టాంప్ పేపర్లు కొనుగోలు చేసి సులభంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీలను చెల్లించవచ్చు.స్టాంప్, రిజిస్ట్రేషన్ శాఖ సెంట్రల్ రికార్డు నిర్వహించే ఏజెన్సీ అయిన స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఏపీ ప్రభుత్వం అందిస్తున్న మరొక ప్రజాహితమైన ఈ కార్యక్రమం హాజరైన డిప్యూటీ సీఎంలు నారాయణ స్వామి, కొట్టు సత్యనారాయణ, బూడి ముత్యాలనాయుడు, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, ఐటీ సలహాదారు శేషిరెడ్డి, రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్స్ కమిషనర్, ఐజీ రామకృష్ణ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్స్ డీఐజీ జి.శ్రీనివాసరావు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాబస్తీలో రంజాన్ సందడి

### జోరుగా షాపింగ్ చేసిన ప్రజలు

### రాత్రిపూట వెలుగులో షాపింగ్ మజా

హైదరాబాద్,ఏప్రిల్21(యదార్థవాది) : ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినం సందర్భంగా హైదరాబాద్ మార్కెట్లు కళకళలాడాయి. గతరెండేళ్లుగా కరోనాతో పండగకు పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు. హైదరాబాద్ మార్కెట్లు కళకలలాడాయి. గురువారం అర్ధరాత్రి వకూ దీపాల వెలుగులో పాతబస్తీ పులకించింది. పండుగ షాపింగ్ చేసుకోవడానికి ముస్లింలు ప్రాధాన్యం ఇస్తారు. లభించింది. అర్ధరాత్రి దాటాక నగరంలో మార్కెట్లు జనంరద్దీతో కిటకిటలాడాయి. పండుగకు ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉండడంతో చార్మినార్ పరిసరాలలో బట్టలు, చెప్పులు ఇతర వస్తువులు చౌకగా లభిస్తుండడంతో ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. దీంతో పాతబస్తీలోని మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. రంజాన్ కొనుగోళ్లు చివరి దశకు చేరుకోవడంతో క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. వ్యాపారులు కొనుగోలుదారులను ఆకర్శించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. రంజాన్ పండుగ సందడితో ముస్లిం సోదరుల కొనుగోళ్ళతో చార్మినార్ పరిసరాలు కిక్కిరిసి పోయాయి. పాతబస్తీలోని ప్రతి బస్తీ, ప్రతి వాడలో ఇదే పరిస్థితి. అఫ్జల్‌గంజ్ నుంచి బార్కస్ వరకు ప్రధాన రహదారులలో ఉండే దుకాణాలే కాకుండా గల్లీల్లో ఉండే చిన్నచిన్న దుకాణాలు కూడా రద్దీగానే మారుతున్నాయి. రాత్రి 10 గంటల నుంచి ఇంకా ఎక్కువగా కొనుగోళ్ళు పెరుగుతుండడం, తెల్లవారు జామున 4గంటల సమయంలో కూడా దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి ఉండడం విశేషం. సహజంగా పాతబస్తీలో ప్రజల అలవాట్లు, సంస్కృతి విభిన్నంగా ఉంటుంది. పెళ్ళిళ్లు, శుభకార్యాలు, షాపింగ్‌లు ఏవైనాసరే ఇక్కడ రాత్రిపూటే మొదలవుతాయి. ఇది తర తరాలుగా వస్తున్న పాతబస్తీ సంస్కృతి. పురుషులు పగటిపూట ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకొని సాయంత్రం ఇంటికి చేరుకుంటాయి. మహిళలు పగలు ఇంటి పనులు చూసుకొని సాయంత్రం ఇఫ్తార్ ముగించుకుని తీరిగ్గా షాపింగ్‌కు బయలుదేరి తెల్లవారుజాము వరకు తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసుకుంటారు. రాత్రిపూట షాపింగ్ మధురానుభూతులను మిగులుస్తుందని చెబుతారు. పండుగకు ధరించే వస్త్రాలతోపాటు, పాదరక్షలు, అత్తర్లు, పండుగ రోజు తయారు చేసే సేమియా, డ్రైఫ్రూట్స్, పండుగ పూట ఇంటికి వచ్చే అతిథుల మనసును గెల్చుకునేందుకు అందమైన గృహాలంకరణ వస్తువుల కొనుగోళ్ళు జోరుగా సాగుతున్నాయి. పాతబస్తీనుంచే కాకుండా నగరం నలుమూలల నుంచి కొనుగోలుదారులు తరలివస్తుండడంతో చార్మినార్ పరిసర ప్రాంతాలన్నీ ఇసుక వేస్తే రాలనంత జనంతో కిక్కిరిసిపోతున్నాయి. మధ్యాహ్నం 11 గంటల నుంచి తెల్లవారుజాము వరకు దుకాణాలన్నీ తెరిచే వుంటున్నాయి. చార్మినార్, లాడ్‌బజార్, మదీన, గుల్జార్ హౌజ్‌లలోని వందలాది షోరూమ్‌లలో అన్నిరకాల వస్తువులు లభ్యమవుతున్నాయి. దీంతో అన్నిరకాల దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి కనిపిస్తు న్నాయి. చార్మినార్ పరిసరాలలో అడుగడుగునా తాత్కాలిక దుకాణాలు వెలిశాయి. మామూలు రోజుల్లో ఇతర వ్యాపారాలు చేసుకునేవారు కూడా రంజాన్ మాసంలో రోడ్డు పక్కన రెండు టేబుళ్ళు వేసుకొని ఏదో ఒక వస్తువును అమ్ముతున్నారు.



వేలాది మందితో ప్రదర్శన నిర్వహించారు.వరంగల్ క్రాస్ రోడ్డు పెద్దతండా వరకు అరుణ పతాకాలు చేబూని ఎర్ర చీరలు, ఎర్ర చొక్కాలు ధరించిన ప్రజలతో అరుణావర్ణమైంది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని. మాట్లాడుతూ,మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోనూ,హిందు మతంలోనూ దొంగలు పడ్డారని దేశ సంపదను కొందరు ద్రోహులకు కట్టబెడుతున్నారని మతాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శ్రమ జీవుల పక్షాన పోరాడుతున్న పార్టీలను ప్రశ్నించే వారిని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని సాంబశివరావు తెలిపారు. బిజెపిని నిలువరించే శక్తి కమ్యూనిస్టులకు ఉందని బిజెపి వ్యతిరేక శక్తులను ఐక్యం చేస్తామని ఆయన తెలిపారు. నిన్న మొన్నటి వరకు పదవుల కోసం అర్రులు. చాచిన వారు ఇప్పుడు కమ్యూనిస్టుల గురించి మాట్లాడుతున్నారని అప్పటి కమ్యూనిస్టులకు ఇప్పటి కమ్యూనిస్టులకు ఉన్న తేడా ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అవకాశ వాద రాజకీయాలకు పాల్పడే వారు విమర్శలు చేస్తే కమ్యూనిస్టులు సహించబోరని ఆయన హెచ్చరించారు. బిజెపినో,కాంగ్రెస్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని



చెబుతున్న వారు ఎటువంటి వారో, ఎంత మేర రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారో ప్రజలు ఆలోచించాలన్నారు. డబ్బుతో డబ్బు కోసం జరిగే సమ్మేళనాలు ఏ రకం ఆత్మీయ సమ్మేళనాలో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. 100 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన కమ్యూనిస్టులు సంఖ్య పరంగా బలహీనపడవచ్చు కానీ కమ్యూనిస్టు సిద్ధాంతం అజేయం, అజరామరం అన్నారు.దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని ఈ దేశానికి, సమాజానికి ప్రమాదం ఏర్పడిన ప్రతిసారి కమ్యూనిస్టులు ముందుండి పోరాడతారని సాంబశివరావు తెలిపారు. అధికారం కోసం ప్రజా సమస్యల పరిష్కారం మా ఎజెండా అని ఆయన స్పష్టం చేశారు. దేశ సంపదను బిజెపి పెద్దలు కొందరికీ దోచిపెడుతున్నారని దీనిని నిలువరించేందుకే కమ్యూనిస్టులు పోరాడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు.సిపిఐ ప్రజాపోరు యాత్రకు సంఘీభావం తెలిపిన తమ్మినేని సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించే వారికి ఈ సభ సమాధానం చెబుతుందన్నారు. ఖమ్మం రూరల్ మండల సమితి ఏర్పాటు చేసిన ఈ బహిరంగ సభ రేపటి ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిస్తుందన్నారు. బిజెపి సమ న్యాయం గురించి మాట్లాడుతుందని క్రిస్టియన్లు, వివిధ వర్ణాలకు చెందిన వారు గుర్తెరగాలన్నారు. బిసిల లెక్క తేలకుండా రిజర్వేషన్లు అమలు ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన పార్లమెంటరీ, కార్యనిర్వాహక న్యాయవ్యవస్థ సహా నాలుగింటిని కేంద్ర ప్రభుత్వం ధ్వంసం చేస్తుందన్నారు.కేంద్ర అనాలోచిత నిర్ణయాలు ప్రజలకు శాపంగా మారాయని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర విధులు, బాధ్యతలు స్పష్టంగా పేర్కొన్న కేంద్రం రాష్ట్రాల అధికారాలను హరించి వేస్తుందన్నారు.కెసిఆర్ కి బిజెపి తత్వం బోధపడిందని బిజెపి వ్యతిరేక పోరాటంలో ఆయన కూడా నిలిచారని తమ్మినేని తెలిపారు.అందరం ఏకం కావడం, బిజెపిని బొందపెట్టడం ఖాయమని తమ్మినేని స్పష్టం చేశారు.ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు,సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్ రెడ్డి, యద్రాబాబు, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణికుమార్, కొండపర్తి గోవిందరావు, పుచ్చకాయల కమలాకర్, అజ్మీర రామ్మూర్తి, మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, పుచ్చకాయలు సుధాకర్, పగిళ్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## వివేకాను హత్య చేసినోళ్ళు... ప్రతి ఒక్కరికి తెలుసు

తిరుపతి ఏప్రిల్ 21 (యదార్థవాది) గంజాయి, మత్తు పదార్థాల సరఫరాకు కేంద్రాలుగా అదానీ పోర్టులు మారిపోయాయి అని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ ధ్వజమెత్తారు. సంపద మొత్తం కోటీశ్వరుల చేతికి వెళ్లిపోతోంది అన్నారు. శుక్రవారం సాయంత్రం తిరుపతి నగరంలో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్యాస్ సిలిండర్ ధర 410 రూపాయలు ఉండగా బిజెపి ఆందోళన చేసిందని నేడు మోడీ హయాంలో 1200 రూపాయలకు చేరింది అన్నారు. ఎన్నికల ముందు చెప్పిన ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదు అన్నారు. నల్లధనం బయట తీస్తా అని, నోట్లు రద్దు చేసి బ్లాక్ మనీ మొత్తం తమకు కావాల్సిన వారి ఇళ్లకు చేర్చారని విమర్శించారు. కేంద్రం నుండి రాష్ట్రానికి దక్కాల్సిన హక్కులను ప్రశ్నించడంలో జగన్ ఘోరంగా విఫలం అయ్యారని అన్నారు. రాష్ట్రం నుండి కేంద్రానికి చెల్లించిన జీఎస్టీ డబ్బులు రాబట్టుకోవడానికి కూడా జగన్ సాహసం చేయడం లేదని చెప్పారు.ప్రజలకు జానెడు ఇచ్చి బారెడు లాక్కోవడం జగన్ విధానం అని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ అన్నారు. సారాయి, ఇసుక, చివరకు సినిమా టికెట్ల నుండి కూడా ప్రజల నుండి దండుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు.రాష్ట్రంలో దళితులపై వైసీపీ ప్రభుత్వం దాడులు చేస్తుందన్నారు. చివరకు ముఖ్యమంత్రి చిన్నాన్న కూడా దారుణ హత్యకు గురయ్యారని, ఎవరు హత్య చేశారో ప్రతి ఒక్కరికీ తెలుసు అన్నారు. వైసిపి, బిజెపి ప్రభుత్వాలను సాగనంపేందుకు విపక్షాలతో పాటు ప్రజలు కలిసి రావాలని పిలుపు నిచ్చారు. దేశాన్ని రక్షించుకోవాలంటే బీజేపీ వ్యతిరేక శక్తులు అన్ని ఏకం కావాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ మోడీ దుర్మార్గ పాలన నుండి విపక్షాలతో పాటు ప్రజలందరూ చైతన్యంతో రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, కుమార్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు మురళి, జయ చంద్ర, సాయి లక్ష్మి, నగర కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మార్పు కోసమే... కెసిఆర్ ఢిల్లీ బాట

మొదటిపేజీ తరవాయి

అభివృద్ధిని ఆరు సంవత్సరాలలో చేసి చూపాడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. గజ్వేల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి, పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. గజ్వేల్‌కు సీఎం కేసీఆర్ రింగ్‌రోడ్డు, పార్కులు, రైల్వేస్టేషన్, డ్యామ్‌లను తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఒకప్పుడు గజ్వేల్‌లో యాసంగిలో 7 వేల ఎకరాలు సాగు అయ్యేది, ఇప్పుడు 17 వేల ఎకరాలను సాగు చేస్తున్నారు. 60 ఏండ్ల వెనుకకు ఉన్న గజ్వేల్‌ను 60 ఏండ్ల ముందుకు కేసీఆర్ తీసుకెళ్లారు. దేశంలో మార్పు కోసం మన కేసీఆర్ బయల్దేరారు.. మన నినాదం ఒక్కటే.. అది రైతు నినాదం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. గులాబీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గులాం గిరి చేస్తుంది తప్ప ఢిల్లీ పెద్దలకు కాదని చెప్పారు.రాష్టంలో తనకు తెలిసి పార్టీలను రెండు పర్యాయాలు నిలబెట్టిన వాళ్లలో ఒకరు నందమూరి తారక రామారావు, మరొకరు సీఎం కేసీఆర్ అని మంత్రి హరీష్ రావు ప్రశంసల వర్షం గుప్పించారు సీఎం కేసీఆర్ దేశంలో మార్పు కోసం తీసుకువచ్చేందుకు బయలు దేరారని చెప్పారు. మన నినాదం ఒక్కటేనని, అదే రైతు నినాదమని తెలిపారు. తమ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గులాం గిరి చేస్తుందే తప్ప ఢల్లీ పెద్దలకు కాదని ఆయన స్పష్టం చేశారు. నిజాలను ఎప్పుడూ ప్రజల ముందు పెట్టాలని ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారన్న మంత్రి. మునుపు గణేష్ నిమజ్జనాలు, బతుకమ్మ పండుగలు వస్తే ఏ చెరువులో వేయాలో తెల్వక పోతుండేనని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ అభివృద్ధి గజమాల లాంటిదన్న మంత్రి హరీష్ స్పష్టం చేశారు.

## రైతుల మెడకు జగన్ ఉచ్చు

మొదటిపేజీ తరువాయి..

చేశారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రకాశం జిల్లా, మార్కాపురంలో అన్నదాతలతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, కౌలు రైతుల జీవితాలు మార్చేందుకు టీడీపీ హయాంలో చాలా చేశామన్నారు. యాంత్రీకరణ, సబ్సిడీలు, గిట్టుబాటు ధరల ద్వారా రైతులకు మేలు చేశామని, మారిన ఆహారపు అలవాట్ల కారణంగా చిరుధాన్యాలు, ఆక్వా ఉత్పత్తులకు ప్రాధాన్యం పెరిగిందన్నారు. పాడి పరిశ్రమకు కూడా డిమాండ్ పెరిగిందని, టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల జీవితాల్లో మార్పులు తెచ్చేందుకు ప్రణాళికలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు ఇన్స్యూరెన్స్ విషయంలో వైసీపీ ప్రభుత్వం అబద్దాలు చెప్పిందన్నారు. ఆనాడు తాను మొదటి సారి అసెంబ్లీలో పోడియం వద్ద నిరసన వ్యక్తం చేశానని, సమస్యను ప్రస్తావించిన తరువాత ప్రభుత్వం ఇన్స్యూరెన్స్ చెల్లించిందన్నారు. రైతుల నుంచి వచ్చిన సూచనలను తమ మ్యానిఫెస్టోలో పెడతామన్నారు. 2014లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రతి రైతుకు 1.5 లక్షల రుణమాఫీ చేశామన్నారు. తాను రైతు బిడ్డనని, తనకు రైతు కష్టాలు తెలుసునని వాటిని పరిష్కరిస్తానని చంద్రబాబు అన్నదాతలకు హామీ ఇచ్చారు. ఇదిలావుంటే ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడిరది. యర్రగొండపాలెంలో చంద్రబాబు నాయుడు రోడ్ షో ఉంది. దాన్ని అడ్డుకుంటామని వైఎస్సార్సీపీ ప్రకటించింది. మంత్రి ఆదిమూలపు సురేష్ నేతృత్వంలో వైసీపీ శ్రేణులు భారీ సంఖ్యలో రోa`డడెక్కారు. నల్ల బెలూన్లు, టీ షర్టులు ధరించి బాబు గో బ్యాక్ ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇటు టీడీపీ శ్రేణులు కూడా మంత్రి సురేష్ ఆఫీసు వైపు దూసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఇటు మంత్రి సురేష్ రోడ్డుపై టీ షర్టు విప్పేసి చంద్రబాబుపై ఆగ్రహంగా మాట్లాడారు. దీంతో యర్రగొండపాలెంలో హైటెన్షన్ నెలకొంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు. ఇరు వర్గాలను అదుపు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్ఎస్‌జీ అలెర్ట్ అయ్యింది. చంద్రబాబుకు మరింత భద్రత పెంచింది. నిఘా వర్గాల హెచ్చరికలతో భద్రత పెంచినట్టు తెలుస్తోంది. మరోవైపు చంద్రబాబుపై మంత్రి ఆదిమూలపు సురేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నాయుడు దళిత ద్రోహి అని ఫైర్ అయ్యారు. దళితులను అవమానించిన బాబూ కొడుకులకు దళిత నియోజకవర్గం యర్రగొండపాలెంలో తిరిగే అర్హతే లేదన్నారు. ళితులుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా అంటూ అవహేళన చేసిన చంద్రబాబుకు ఇప్పుడు దళితుల ఓట్లు కావాల్సి వచ్చాయని అందుకోసమే దళితులపై ప్రేమ ప్రదర్శిస్తున్నారని మంత్రి సురేష్ ఆరోపించారు. దళిత ప్రజలనే కాదు.. సొంత పార్టీ దళిత నాయకులను కూడా హేళన చేస్తూ చంద్రబాబు అవమానిస్తుంటారని మంత్రి విమర్శించారు. ఇటీవల యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ ఎలక్షన్ బాబును కూడా చంద్రబాబు ఘోరంగా అవమానించారని మంత్రి సురేష్ చెప్పారు.

## మునుగోడు ఎన్నికల్లో... కాంగ్రెస్ కు బిఆర్ఎస్ ముడుపులు

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్‌కు కేసీఆర్ ఇచ్చారని రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూపాయి కూడా టీఆర్ఎస్ నుంచి గానీ, కేసీఆర్ నుంచి సాయం పొందలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మునుగోడు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన ప్రతీ రూపాయి కార్యకర్తలు చందాలు వేసుకున్నవే నని, కాంగ్రెస్ పార్టీలోని బలహీన వర్గాల నాయకులే మునుగోడు ఎన్నికలకు ఆర్థిక సాయం చేశారని రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. వారి శ్రమను, ఆర్థిక సాయాన్ని అవమానించేలా ఈటెల మాట్లాడటం సమంజసం కాదని అన్నారు. బీజేపీ నేతలు భాగ్యలక్ష్మి అమ్మవారిని



నమ్ముతారని, శనివారం సాయంత్రం ఆరు గంటలకు వాళ్లు నమ్మే భాగ్యలక్ష్మి టెంపుల్‌లో దేవుడిపై ఒట్టేసి చెబుతానని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. తాను తడిబట్టలతో వస్తానని వారూ రావాలన్నారు. ఒకవేళ భాగ్యలక్ష్మి టెంపుల్ కాదంటే ఏ గుడిలో అయినా తడిపబట్టలతో తాను ప్రమాణం చేస్తానని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. తనపై ఆరోపణలను ఈటెల నిరూపించడానికి సిద్ధమా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. చార్మినార్ భాగ్యలక్ష్మి టెంపుల్‌లో తడి బట్టలతో ప్రమాణం చేయడానికి తాను సిద్ధమని, రాజకీయాల కోసం ఈటెల దిగజారి మాట్లాడటం క్షమించరాని నేరమన్నారు. తనపై ఆరోపణలను రాజేందర్ 24 గంటల్లో నిరూపించాలని, సాయంత్రం ఆరు గంటలకు భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ఈటెల సిద్ధంగా ఉండాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. భాగ్యలక్ష్మి దేవుడిపై నమ్మకం లేకుంటే, ఏ ఆలయంలో నైనా తడి బట్టలతో ప్రమాణానికి తాను సిద్ధమని రేవంత్ రెడ్డి ఈటెల రాజేందర్‌కు సవాల్ విసిరారు.

## మా ఆదేశాలకు విరుద్ధంగా హైకోర్టు ఉత్తర్వులు

మొదటిపేజీ తరువాయి..

తర్వాత కోర్టులో విచారణ సమయంలో చేపట్టాల్సిన అంశాలను బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా పరిగణలోకి తీసుకోవడం సరికాదు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు కేసులోని మెరిట్స్ ప్రకారం లేవు. హత్య కేసు దర్యాప్తుపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా హైకోర్టు వ్యవహరించింది. హత్య వెనుక ఉన్న విస్తృత కుట్రకోణాన్ని బయటపెట్టాలని సుప్రీంకోర్టు సీబీఐని ఆదేశించింది. ఈ నెల 30 లోగా దర్యాప్తు పూర్తి చేయాలని కూడా సుప్రీం ఆదేశించింది. ఈ పరిస్థితుల్లో దర్యాప్తు సంస్థ సీబీఐపై ఎలాంటి నియంత్రణ లేకుండా స్వేచ్ఛగా పని చేసేలా చూడాలి. కానీ తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు దర్యాప్తునకు అవరోధం కల్గించేలా ఉన్నాయని సిద్దార్థ లూద్రా వాదించారు. ఈ సందర్భంగా అవినాశ్ లాయర్‌పై సుప్రీంకోర్ట్ ప్రశ్నల వర్షం కురిపించింది.

## హైదరాబాద్‌లో నరబలి కలకలం!

మొదటిపేజీ తరువాయి..

బాలుడిని మర్డర్ చేసి ఆటో డ్రైవర్ సహాయంతో నాలాలో పడేశాడన్నారు. అబ్దుల్ వాహీద్‌ని నరబలి కాదని, ఫైనాన్షియల్ గొడవల వల్ల మర్డర్ జరిగిందని డీసీపీ వెల్లడిరచారు. చిన్నారి డెడ్ బాడీని నాలాలో గుర్తించామన్నారు. బాలుడు ఇమ్రాన్ ఇంటికి ఆడుకోవడానికి వెళ్లాడన్నారు. సదరు ట్రాన్స్ జెండర్.. ఇంట్లో బాలుడిని చంపేసి బకెట్‌లో డెడ్ బాడీని పెట్టి, గోనె సంచిలో నాలాకి తీసుకెళ్లిందని డీసీపీ శ్రీనివాసరావు వివరించారు. గురువారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన అబ్దుల్ వహీద్ అనే బాలుడు నమాజ్ చేసేందుకు బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న ఇమ్రాన్ అనే హిజ్రా పిలవడంతో బాలుడు ఆమెతో కలిసి వెళ్లాడు. వీరిద్దరు కలిసి వెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. అయితే కాసేపటికే బాలుడు కనిపించక పోవడంతో తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాత్రి వెతికి నప్పటికీ బాలుడి ఆచూకి లభించలేదు.రాత్రి సమయంలో ఓ చోట క్షుద్రపూజలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న తల్లిదండ్రులు, స్థానికులు అక్కడకు వెళ్లి చూడగా పూజలు జరిగినట్లు గుర్తించారు. గురువరాం చాలా అరుదైన అమావాస్య కావడంతోనే ఈ పూజలు జరిగినట్లు గుర్తించారు. అనుమానంతో బాలుడి కోసం తీవ్రంగా గాలించగా పక్కనే ఉన్న నాలాలో బాలుడి మృతదేహం లభించింది. అయితే అప్పటికే హిజ్రా ఇమ్రాన్ పరారీలో ఉంది. దీంతో బాలుడి మృతికి అతనే కారణమంటూ హిజ్రా ఇంటిపై స్థానికులు దాడి చేసి ధ్వంసం చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడకు చేరుకున్నారు. ఈ ఘటనతో అల్లాదున్ కోటి ఏరియా ప్రాంతంలో రాత్రంతా ఉద్రిక్తత చోటు చేసుకుంది. తెల్లవారితే రంజాన్ పండుగ జరుపుకోనున్న సమయంలో బాలుడు చని పోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇమ్రాన్ ఒక్కడేనా ఇంకెవరైనా సహాయం చేశారా అనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే రంజాన్ పండుగ వేళ ఈ విషాదం చోటు చేసుకోవడంతో బాలుడి తల్లిదండ్రులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గల్ఫ్ దేశాల్లో రంజాన్ వేడుకలు

### భారత్‌లో శనివారం రంజాన్

న్యూఢల్లీ,ఏప్రిల్21(యదార్థవాది): గల్ఫ్ దేశాల్లో రంజాన్ పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. గురువారం నెలవంక కనిపించడంతో శుక్రవారం పండుగ నిర్వహిస్తున్నారు. అయితే, మనదేశంలో శుక్రవారం నెలవంక కనిపిస్తే శనివారం రంజాన్ పండుగ జరగనుంది. లేకపోతే.. ఆదివారం పండుగ జరుగుతుందని ముస్లిం పెద్దలు ప్రకటించారు. శుక్రవారం నెలవంక దర్శనమిస్తే.. శనివారం రమదాన్ పండుగ జరుపుకోవాలని.. లేకపోతే.. ఆదివారం పండుగను నిర్వహించుకోవాలని రుహియతే హిలాల్ కమిటీ (నెలవంక నిర్ధారణ కమిటీ )ప్రతినిధి ముఫ్తీ మహ్మద్ ఖలీల్ అహ్మద్ వెల్లడిరచారు. రుహియతే హిలాల్ కమిటీ శుక్రవారం సాయంత్రం 7 గంటల వరకు దీనిపై స్పష్టతనిస్తుందని, దాని ప్రకారం పండుగ జరుపుకోవాలని ఆయన ముస్లింలకు సూచించారు.దిలాఉంటే.. ఇస్లాంలో రంజాన్ మాసం చివరి శుక్రవారానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. ఈ రోజు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీస్సులు పొందుతారు. జుమ్మతుల్ విదాను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని అన్ని మసీదుల వద్ద ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా మక్కా మసీదు, పబ్లిక్ గార్డెన్స్‌లోని రాయల్ మసీదులో జుమ్మతుల్ విదా ప్రార్థనలకు ఏర్పాట్లు చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. దీంతోపాటు జీహెచ్ఎంసీ పరిధిలోని మసీదు పరిసరాలను కూడా శుభ్రం చేసినట్లు తెలిపారు. రంజాన్ పండుగ నేపథ్యంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని ఈద్గాలలో సామూహిక ప్రార్థనల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గురువారం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ మసీవుల్లా ఖాన్ వెల్లడిరచారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈద్గాలలో కూడా సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.



# కేటీఆర్ పర్యటన కోసం ఏర్పాట్లు

### మే ఆరవ తేదీన మహబూబ్ నగర్ ఐటి టవర్ ప్రారంభం
### రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్, ఏప్రిల్ 21 (యదార్థవాది)** వచ్చే నెల 6 న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఐటి టవర్ ను పండుగ వాతావరణంలో ప్రారంభించుకుంటామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.రవినాయక్, ఇతర అధికారులతో కలిసి నిర్మాణం పూర్తి చేసుకున్న ఐటీ టవర్ ను మంత్రి శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒకప్పుడు తాగునీటికీ, సాగునీటికి ఇబ్బంది పడిన పరిస్థితి నుంచి నేడు అన్ని రంగాల్లో పురోగతి సాధించామని తెలిపారు. 14 లక్షలు మంది వలసలు వెళ్లే పరిస్థితి నుంచి నేడు స్థానికంగానే ఉపాధి అందించే స్థాయికి ఎదిగామని తెలిపారు. సాగు, తాగునీటి ఇబ్బందులు తీరాయని, యువతకు స్థానికంగానే పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించేందుకు ఐటీ కం ఎనర్జీ పార్క్ ను చేపట్టామన్నారు. ఐదేళ్ల క్రితం సంబంధించి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకుపోయి అనుమతి తీసుకున్నామని తెలిపారు. స్థానికంగా 400 ఎకరాల అసైన్డ్ భూములను సేకరించామని, అసైన్డ్ భూములు అయినా పట్టా భూముల మాదిరిగా మెరుగైన పరిహారం అందించి రైతులకు ఇబ్బంది లేకుండా చూసామన్నారు. తక్కువ సమయంలోనే ఐటి టవర్ ను సిద్ధం



చేసినందుకు అధికారులు కాంట్రాక్టర్ ను అభినందించారు. మే 6వ తేదీన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమెరికా, ఇంగ్లాండ్‌కి చెందిన ఐటీ కంపెనీలు సైతం తమ కార్యకలాపాలు ప్రారంభిస్తాయని మంత్రి తెలిపారు. ఇతర దేశాల్లో స్థిరపడిన మహబూబ్ నగర్ యువతకు కూడా ఇక్కడే మంచి వేతనాలు లభిస్తాయని తెలిపారు. మహబూబ్ నగర్‌కు చెందిన విదేశాల్లోని ఐటి పరిశ్రమలకు చెందిన వారు ఇక్కడ తమ వ్యాపార కార్యక్రమాలు ప్రారంభించేందుకు ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఇక్కడే మంచి ఉద్యోగాలు అందిస్తామని తెలిపారు. సుమారు 20 వేలకు పైగా



ఉద్యోగాలు లభిస్తాయని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. పేదలు ధనవంతులుగా మారేలా చేయడమే తమ ధ్యేయమని మంత్రి పేర్కొన్నారు. మే 6వ తేదీన ఐటీ టవర్ ప్రారంభం నాటికి లైటింగ్ పనులు, అప్రోచ్ రోడ్డు నిర్మాణం, ప్లాంటేషన్, ఇతర మౌలిక సదుపాయాలన్నింటినీ పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రవి నాయక్ తో కలిసి ఐటీ కారిడార్ నుంచి జాతీయ రహదారి వరకు చేపట్టే రోడ్డును పరిశీలించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ జి.రవినాయక్, అడిషనల్ కలెక్టర్ సీతారామారావు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, టీఎస్ఐఐసి జోనల్ మేనేజర్ రవి, తదితరులు ఉన్నారు.

## మొగిలి గిద్దలో టెంట్ హౌస్ దగ్ధం



**ఫరూక్ నగర్, ఏప్రిల్ 21(యదార్థవాది):** మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో జంజం టెంట్ హౌస్‌ను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించినట్టు బాధితులు పేర్కొన్నారు. మధ్య రాత్రి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ఈ దుశ్చర్యకు పాల్పడినట్టు స్థానికులు చెబుతున్నారు. మొగిలిగిద్ద గ్రామంలోని జంజం టెంట్ హౌస్ ను నిప్పటించారు. దీంతో అందులో ఉన్న ఫర్నిచర్ సామాన్లు అదేవిధంగా ఒక బైక్ ఆహుతి అయ్యాయి. ఎవరో కావాలని ఇలా చేశారంటూ టెంట్ హౌస్ యజమాని నిజాముద్దీన్ వాపోయాడు. సంఘటన గురించి తెలుసుకున్న స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకుడు కక్కునూరు వెంకటేష్ గుప్తా బాధితుల్ని పరామర్శించాడు. ఈ సంఘటనపై విచారణ జరిపి బాధితునికి న్యాయం చేయాలని ఆయన కోరారు.

## చెవిలో పూలతో విఓఏల నిరసన



**మునుగోడు, ఏప్రిల్ 21 (యదార్థవాది)** చండూరు మండల ఐకెపి విఓ ఎలా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె శుక్రవారం ఐదవ వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ మాట్లాడుతూ విఓ ఏల సమస్యలు పరిశీలించేంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. ఐకెపి విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలనివారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి కనీసరి వేతనం 26 వేలు ఇవ్వాలని,అర్హులైన విఓఏ లకు సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశం గౌడ్, ఆ సంఘం అధ్యక్షులు పి.యాదగిరి, మానుక అహల్య, పెండ్యాల లలిత, మిట్టపల్లి అరుణ, లెంకల రాణి, బోయపల్లి అమృత, దొంత గోని శశికళ, జక్కలి యాదమ్మ, ఇడెం పుష్ప కుమారి,మాదగొని అరుణ,పాల్వాయి లక్ష్మి, సుగుణ, జట్టి పద్మ,డోణాల కరుణ,నారపాక నిర్మల, ఎస్.లింగయ్య, పులిజాల జ్యోతి,కవిత,నేర్లకంటి మోక్షారాణి, కారింగు వెంకటమ్మ, మండల అనిత, నాగమణి, సులోచన, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట

### రంజాన్ గిఫ్ట్ ప్యాకులను అందజేసిన అబ్దుల్లా గాలిబ్



**పహాడీషరీఫ్, ఏప్రిల్ 21 (యదార్థవాది):** మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అబ్దుల్లా గాలిబ్ అన్నారు.జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రంజాన్ గిఫ్ట్ ప్యాకులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని మతాలను గౌరవిస్తూ బతుకమ్మ పండుగకు,క్రిస్మస్ వేడుకలకు, రంజాన్ పండగలకు పేద కుటుంబాలకు దుస్తులు అందజేయడం గొప్ప విషయం అని కొనియాడారు.మైనారిటీ ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న గొప్ప సీఎం కేసీఆర్ అని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు లేవన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అన్నారు.

## హెడ్ క్వార్టర్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, ఏప్రిల్ 21 (యదార్థవాది):** జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆర్మ్ రిజర్వ్ పోలీసు హెడ్ క్వార్టర్ కు విచ్చేసిన సందర్భంగా డిఎస్పీ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి రిజర్వ్ పోలీసు సిబ్బంది గౌరవ వందనం చేశారు. అనంతరం రిజర్వ్ పోలీసు హెడ్ క్వార్టర్‌లో ఉన్న వివిధ విభాగాలైన పరిపాలన భవనం, ఆయుధగారం, డాగ్ స్క్వాడ్, బీ.డీ టీం, మోటారు వాహనాలు, షాపింగ్ కాంప్లెక్స్, పోలీసు క్వార్టర్స్, కళ్యాణ మండపం, యూనిట్ మెడికల్ ఆసుపత్రి మరియు హోంగార్డ్ ఆఫీస్ లను సందర్శించారు. సంబంధిత విభాగ అధికారులను వారు చేస్తున్న విధులు గూర్చి ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేసి ఏవైనా సమస్యలు ఉంటే తెలియ జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఇన్స్పెక్టర్లు అర్.వి.వి.ఎస్.ఎస్. చంద్రశేఖర్, బి.రామకృష్ణారావు, ఎం.సతీష్, కె.వెంకట్రావు, ఎం.టి.ఓ ఎం.ఆదినారాయణ, ఇతర ఆర్మ్డ్ రిజర్వ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు క్రీడా సామాగ్రి పంపిణీ



**ఉప్పల్, ఏప్రిల్ 21(యదార్థవాది)** ఉప్పల్ డివిజన్ లో వేసవి శిక్షణ శిబిరాలకు ఏర్పాట్లను చేస్తున్నట్టుగా కార్పొరేటర్ రజిత రెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసే వేసవి శిక్షణ శిబిరాలను కాలనీలోని యువకులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉప్పల్ డివిజన్ లో శుక్రవారం వేసవి శిక్షణ శిబిరాలకు సంబంధించిన క్రీడా సామాగ్రిని కార్పొరేటర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తుమ్మల దేవి రెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి పాలడుగు లక్ష్మణ్ ప్రశాంత్ రెడ్డి మాశెట్టి రాఘవేందర్ మంద సుమన్ రెడ్డి, పూజారి హనుమంత్, భాస్కర్, కణమైన బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మసీదులకు పండుగ నిధులు పంపిణీ

### తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, ఏప్రిల్ 21 (యదార్థవాది):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలోని పదిహేడు మసీదు గురువులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు వంతున తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతులు మీదుగా స్థానిక మసీదులో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు.చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సాదర స్వాగతం పలికి ముస్లిం సోదరులు శాలువలతో సన్మానించారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడంలో మీ పాత్ర ఎంతో ఉందని,నాన్న పట్ల మీరు అందించిన ప్రేమను ఈసారి నాపై కూడా ఆ ప్రేమను అందించాలని కోరారు.ఈ కృతజ్ఞతా భావంతో రంజాన్ పండగను మీరంతా ఆనందంగా చేసుకోవాలనే సంకల్పంతో రంజాన్ తోఫాను,ఒక్కొక్క మసీదు గురువులకు పదివేల రూపాయలు చొప్పున మండలంలో పదిహేడు మసీదు గురువులకు ఒక లక్ష డెబ్బై వేల రూపాయలు అందజేశామని తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని డెబ్బైఐదు మసీదుల్లో ప్రార్థనలు చేస్తున్న మత గురువులను గౌరవించే కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క గురువుకు రూ.10వేలు



చొప్పున రూ.7.50 లక్షలు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందజేయడం జరిగింది.పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మత గురువులు తన సొంత వ్యాపారాలు,పనులు అన్నీ పక్కన పెట్టి రోజంతా మసీద్‌లలో కాలం గడపుతూ ప్రత్యేక ప్రార్థనలు చేస్తుండటం ఆనవాయితీ.ఈ నేపథ్యంలో ఒక్కొక్క మత గురువును ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. అందులో భాగంగానే 10వేల చొప్పున నగదు అందజేసే ఓ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు,మసీదు గురువులు,వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండపాకలో రంజాన్ తోఫాల పంపిణీ



**కొండపాక, ఏప్రిల్ 21 (యదార్థవాది):** రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు అందిస్తున్నటువంటి రంజాన్ తోఫా దుస్తులను మండలంలోని సర్పంచులు మరియు ఎంపీటీసీలతో కలిసి పంపిణీ చేసిన ఎంపీపీ ర్యాగల సుగుణ దుర్గయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో సబ్బండ వర్గాల సంక్షేమమే అందుతుందని తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నటు వంటి పథకాలను దేశ మొత్తం చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామేశ్వర్ ఎంపీడీవో రాంరెడ్డి సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మహాదేవ్ గౌడ్ మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి దేవేందర్ రెడ్డి ఎంపీటీసీల పురం అధ్యక్షులు చింతల సాయిబాబా గౌడ్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ సర్పంచులు అమ్ముల రమేష్ ముత్యాల కనకయ్య వాసరి లింగారావు ఎంపీటీసీలు ఖమ్మం పల్లి యాదగిరి పత్తి ఆంజనేయులు ఆత్మ కమిటీ డైరెక్టర్లు చెప్యాల చిరంజీవి సున్నం భాస్కర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ మల్ల రాజిరెడ్డి పిల్లి నాగరాజు కోడెల మల్లేశం పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్‌లో.. మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**ఖమ్మం, ఏప్రిల్ 21 (యదార్థవాది)** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత రైతులకు, మార్కెట్ కార్మికులకు మండుటెండలో మజ్జిగ ప్యాకెట్లు అందిస్తూ వారి దాహార్తిని తీరుస్తున్నారు.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బర్త్ డే రోజు నుండి ప్రారంభించిన ఈ మజ్జిగ పంపిణీ నిర్విరామంగా కొనసాగిస్తూ రైతులు,మార్కెట్ కార్మికుల నుండి అభినందనలు అందుకుంటున్నారు.ఖమ్మం వ్యవసాయ మార్కెట్ రాష్ట్రంలోనే మిర్చి పంటకు పెద్ద రెండవ మార్కెట్ గా పేరు ఉంది.ఈ మార్కెట్ కు ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన రైతులతో పాటు మహబూబాబాద్, వరంగల్, సూర్యాపేట జిల్లాలకు చెందిన, కోదాడ ప్రాంతానికి చెందిన రైతులు మిర్చి పంటతో వస్తుంటారు. అంతేకాకుండా ఖమ్మం జిల్లాకు పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా, ఎన్టీఆర్ జిల్లా ప్రాంతాలకు చెందిన రైతులు కూడా మిర్చి పంటను తెస్తుంటారు. మారు 15వేల మంది రైతుల వరకు మార్కెట్ కు వచ్చి పోవడం జరుగుతుంది. రైతుల సౌకర్యం కోసం ఇప్పటికే కూలింగ్ తో మినరల్ వాటర్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసిన పాలకవర్గం తాజాగా మజ్జిగ ప్యాకెట్లను కూడా పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలిచింది. ఖమ్మం మార్కెట్ కమిటీ పాలకవర్గంతో



పాటు వర్తక సంఘం, ఎగుమతి, దిగుమతి శాఖలు, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు వితరణగా పంపిణీ చేస్తున్నారు. మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్ష మల్లేశం, గ్రేడ్ 2 సెక్రటరీ బి.బజార్ సారథ్యంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ దోరేపల్లి శ్వేత స్వయంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తూ మండుటెండలో ఎండ వేడి తగలకుండా వారి దాహార్తిని తీరుస్తున్నారు.

## వికలాంగుడికి మంజులారెడ్డి సాయం



**చిగురుమామిడి, ఏప్రిల్ 21 (యదార్థవాది):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన నిజానం రాజయ్య అనే వృద్ధుడు ఇటీవల అనారోగ్యంతో రెండు కాళ్ళను కోల్పోగా విషయం తెలుసుకున్న ప్రముఖ సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి బాధితుడికి గురువారం ఆర్థిక సహాయంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలను ఆపదలో నేనున్నానంటూ ఆదుకున్న మంజుల రెడ్డి తమను కూడా ఆదుకోవడం పట్ల వారి కుటుంబ సభ్యులు మంజుల రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కక్కెర్ల అవినాష్ గౌడ్, గొట్టుపర్తి రాజశేఖర్ గౌడ్, దుర్గం మహేష్ గౌడ్, నిజానం సాయినాథ్ తదితరులు ఉన్నారు.

# తెల్లాపూర్ ఉస్మాన్ నగర్‌లకు మంచినీరు

### 25 కోట్లతో 22 కిలోమీటర్ల పైపులైను నిర్మాణ పనులకు శంకుస్థాపన

**రామచంద్రాపురం, ఏప్రిల్ 21 (యదార్థవాది)** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ వార్డుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం 25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 22 కిలోమీటర్ల మేర నూతన పైపులైన్ నిర్మాణం చేపడుతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఏలియన్స్ అపార్ట్మెంట్ సమీపంలో పైపులైను నిర్మాణ పనులకు స్థానిక ప్రజా ప్రతినిదులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెల్లాపూర్ ఉస్మాన్ నగర్ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. ఐదు కోట్ల రూపాయలతో 40 లక్షల లీటర్ల సంపు, 20 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభించమని తెలిపారు. త్వరితగతిన పైపులైను నిర్మాణ పనులు చేపట్టి ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. రిజర్వాయర్ మరియు పైపులైన్ నిర్మాణం పూర్తయితే సుమారు లక్షా 27



వేల మందికి మంచినీరు అందించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, హెచ్ఎండబ్లుఎస్ జిఎం నారాయణ, డి జి ఎం చంద్రశేకర్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడుగు పడి గేదెల మృతి



**గంభీరావుపేట, ఏప్రిల్ 21(యదార్థవాది)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పాడి గేదె, ఆవు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. బాధితులు కోటయ్య రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షంతో పాటు పిడుగు పడటంతో పాడి గేదెల మృతి చెందాయని, రెండిటికి కలిపి లక్షా 40 వేల వరకు నష్టం వాటిలిందని, మండల పశు వైద్యాధికారి శ్రావణ్ కుమార్ పరిశీలించారని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

# గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సు

### సర్పంచ్ మహిపాల్ రెడ్డి



**మనోహరాబాద్, ఏప్రిల్ 21 (యదార్థవాది):** మనోహరాబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర కెసిఆర్ సేవాదళం ప్రధాన కార్యదర్శి మనోహరాబాద్ గ్రామ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమము నిర్వహించినారు. ఇందులో భాగంగా సర్పంచ్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే ఈ రుణాలను యాదవ సోదరులు సద్వినియోగ పరుచుకోవాలని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు అండగా నిలబడాలని వారి సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆప్షన్స్ సభ్యులు, యాదవ సంఘం సభ్యులు బిఆర్ఎస్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ



**పెబ్బేరు, ఏప్రిల్ 21 (యదార్థవాది)** పవిత్రమైన రంజాన్ మాసం పురస్కరించుకుని అల్ మూస ఈసా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళకు శుక్రవారం సహారా ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ సామాజిక వేత ఎం.డి మజీద్, మస్జిద్ మూస ట్రస్ట్ ప్రెసిడెంట్ మతీన్, ఎంఐఎం ఉప అధ్యక్షుడు ఎం.డి జకీర్ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ ఏ మూస సభ్యులు రసూల్,సలీం,సమీర్ మస్తాన్ అరిఫ్,మహబూబ్, మునీర్ ఆయాజ్ తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.